క్లుప్తంగా

ప్రెస్ అకాడమీ చైర్మన్‌కు సన్మానం



శుభాకాంక్షలు తెలుపుతున్న సీపీఐ నాయకులు

చౌటుప్పల్ : ప్రెస్ అకాడమీ నూతన చైర్మన్‌గా నియమితులైన కె.శ్రీనివాస్‌రెడ్డిని మంగళవారం సీపీఐ మండల నాయకులు హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో పార్టీ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, పొట్ట సత్యం, కె.శేఖర్, తదితరులు ఉన్నారు.

నిమిషం నిబంధన ఎత్తివేయాలి

మోత్కూరు : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో నిమిషం నిబంధన ఎత్తివేయాలని, పరీక్షలకు పకడ్బందీగా నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో పరీక్షలు నిర్వహించడంలో అనేక లోపాలు, తప్పిదాలు జరిగాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, సురేష్, ఉమేష్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

భువనగిరి : పట్టణంలో తెలంగాణ ఫార్మసిస్ట్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ ప్రమాణస్వీకారం మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని సుదర్శన్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ శిల్పిని, ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ వంశీకృష్ణ, కమిటీ జిల్లా నూతన అధ్యక్షుడు కె.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సరిత, అసోసియేట్ అధ్యక్షుడు మమత, కోశాధికారి జి.శ్రీనివాస్, వెంకటరమణ, శ్రీనివాస్, చంద్రమోహన్, జ్యోతి, అనిత తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక



ఎన్నికైన కమిటీ సభ్యులు

మోత్కూరు : మండల కేంద్రంలో మంగళవారం గీత కార్మిక సంఘం మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మండల గౌడ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుండగోని రామచంద్రు, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా తండ సత్తయ్య, ఉపాధ్యక్షుడిగా బొడిగె మత్స్యగిరి, ప్రధాన కార్యదర్శిగా రాచకొండ బాలరాజు, సహాయ కార్యదర్శిగా భీమగాని నర్సయ్య, కోశాధికారిగా గనగాని కృష్ణ, పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. సమావేశంలో మోత్కూరు గీత సొసైటీ అధ్యక్షుడు బీసు సత్తయ్య, మెరుగు యాదగిరి, వల్లందాసు లింగయ్య, పబ్బు అంజయ్య, గంగపురం నర్సయ్య, బీసు యాదగిరి పాల్గొన్నారు.

కల్నల్ వినయ్‌భానురెడ్డి విగ్రహ ఆవిష్కరణ



ఆవిష్కరించిన వినయ్‌భానురెడ్డి విగ్రహం

బొమ్మలరామారం : మండల కేంద్రంలో లెఫ్టినెంట్ కల్నల్ వినయ్‌భానురెడ్డి విగ్రహాన్ని మండల మంగళవారం కుటుంబ సభ్యులు ఆవిష్కరించారు. వినయ్‌భానురెడ్డి అరుణాచల్ ప్రదేశ్‌లో గత సంవత్సరం మార్చి 16న జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెందాడు.

బహుజన ప్రజాశక్తి పట్టణ అధ్యక్షుడిగా భారత భూషణ్

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలో మంగళవారం బహుజన ప్రజాశక్తి పట్టణ కమిటీని రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భారత భూషణ్, ఉపాధ్యక్షుడిగా డబ్బీకార్ ప్రేమ్‌కుమార్, కొండమడుగు శివరాజ్, దేవరాయ భిక్షపతి, రావుల అనిల్, ప్రధాన కార్యదర్శిగా మూశం మధుసూదన్, సహాయ కార్యదర్శిగా పైదుగాని స్వామి, కార్యదర్శులుగా పొనమోని శ్రీకాంత్, నల్ల లింగస్వామి, లంగారి బాబు, కుక్క శివ, జోగు శ్రీను ఎన్నికయ్యారు.

కల్వర్టు లేక అవస్థలు

- బిక్కేరువాగు అడ్డుగా ఉండడంతో ఖాళీగా వ్యవసాయ భూములు
- సుమారు 150ఎకరాలు సేద్యం చేసుకోలేక రైతుల ఇబ్బందులు
- వాగుపై కల్వర్టు ఏర్పాటు చేయాలని వినతి



బిక్కేరువాగు నీటిలో నుంచి వెళ్తున్న రైతులు

ఆత్మకూరు(ఎం) : రైతులు వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు సరైన దారిలేకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. దీంతో కొన్ని ఏళ్లుగా ఆ భూముల్లో ఎలాంటి సేద్యం చేయకుండా ఖాళీగా ఉంచాల్సిన పరిస్థితి నెలకొంది. మండలంలోని రహీంఖాన్‌పేట సమీపంలో గల బిక్కేరువాగు అవతల గ్రామానికి చెందిన పలువురు రైతుల సుమారు 150ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయి. అయితే గ్రామానికి వ్యవసాయ పొలాలకు మధ్య బిక్కేరువాగు ఉంది. ఈ వాగుపై ఎలాంటి కల్వర్టులు లేకపోవడంతో ట్రాక్టర్లు వెళ్లలేని పరిస్థితి ఉంది. రైతులు కూడా వాగునీటిలో నుంచి ఇబ్బందులు పడుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి. దీంతో ఆ భూములను సేద్యం చేయకుండా ఖాళీగా ఉంచారు. గతంలో ప్రభుత్వం అందజేసిన భూమిలో వ్యవసాయ చేసి జీవనోపాధి పొందాలనుకున్న ఆ రైతులు భూములకు సరైన దారిలేకపోవడంతో సేద్యం చేయకుండా వదిలేసి వ్యవసాయ కూలీలుగా మారారు.

కూలి డబ్బులు, పింఛన్లకు ఇబ్బందులు..

రహీంఖాన్‌పేటకు సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉప్పలపహాడ్ గ్రామం ఉంటుంది. రహీంఖాన్‌పేట పోస్టాఫీస్ పరిధిలో ఉప్పలపహాడ్ ఉంది. ఆ గ్రామం నుంచి కూలీలు ఉపాధి డబ్బులకు, పింఛన్ల కోసం వృద్ధులు, దివ్యాంగులు రెండు గ్రామాల మధ్య బిక్కేరువాగు దాటుకుని రావడానికి ఇబ్బందులు పడుతుంటారు. దీంతో రహీంఖాన్‌పేటకు రావాలంటే కప్రాయపల్లి మీదుగా అయితే సుమారు 12కిలోమీటర్లు, పోతిరెడ్డిపల్లె నుంచి 5కిలోమీటర్ల దూరం నుంచి తిరిగిరావాల్సివస్తుంది.

కల్వర్టు నిర్మాణంతో సమస్యకు పరిష్కారం..

బిక్కేరువాగుపై కల్వర్టు నిర్మాణం చేపడితే సమస్య పరిష్కారం అవుతుందని పలువురు రైతులు కోరుతున్నారు. దీంతో ఎన్నో ఎళ్లుగా పడావుపడిన భూములు సాగులోకి వచ్చే అవకాశం ఉందని, అంతే కాకుండా ఉప్పలపహాడ్ గ్రామస్తులకు రహీంఖాన్‌పేట పోస్టాఫీస్ దగ్గర దారి కానుంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బిక్కేరువాగుపై కల్వర్టు నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

భూమి నిరుపయోగంగా ఉంది



ప్రభుత్వం మా జీవనోపాధి కోసం భూ పంపిణీలో భాగంగా పాలుకు రెండున్నర ఎకరాలను పంపిణీ చేసింది. ఈ భూములు వాగు అవతల ఉన్నాయి. వాగులో నుంచి అవతలకు రవాణా సౌకర్యం లేకపోవడంతో ప్రస్తుతం భూమి నిరుపయోగంగా ఉంది.

– బూడిద మల్లయ్య, రైతు

కల్వర్టు నిర్మాణం చేపట్టాలి



బిక్కేరువాగుపై రహీంఖాన్‌పేట వద్ద కల్వర్టు నిర్మాణం చేపట్టాలి. కల్వర్టు లేకపోవడంతో వాగు అవతలకు వెళ్లాలన్నా అవతలి గ్రామస్తులు ఇవతలకు రావాలన్నా చాలా ఇబ్బందులు పడుతున్నారు. జీవనోపాధి కోసం ఏం చేయలేక పోతున్నాం. ఇబ్బంది పరిస్థితులు ఉన్నాయి.

– చింతల కాశీనాథ్, రైతు

నిధులు మంజూరు చేయాలి



ఉప్పలపహాడ్-రహీంఖాన్‌పేట మధ్య గల బిక్కేరువాగుపై కల్వర్టు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలి. కల్వర్టు నిర్మాణంతో రైతులకు, గీత కార్మికులతో పాటు ఉప్పలపహాడ్ నుంచి పింఛన్ డబ్బులకు తీసుకోవడానికి వచ్చే వారికి ఉపయోగంగా ఉంటుంది. ఏళ్లుగా పడావుగా ఉన్న భూములు సాగులోకి వచ్చే అవకాశం ఉంటుంది.

– కర్రె పరమేష్, మాజీ ఉపసర్పంచ్, రహీంఖాన్‌పేట

చంద్రశేఖర్ ఆజాద్‌కు ఘన నివాళి



రామన్నపేట : నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధుడు ఆజాద్ చంద్రశేఖర్ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆజాద్ చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేముల సైదులు, ఈదులకంటి శివకుమార్, గణేష్, చిల్ల యాదగిరి, కన్నెబోయిన నవీన్, నడిగోటి కమలాకర్, మారయ్య, దామోదర్, జయసుధ, యాదమ్మ, భార్గవి, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణంలో పీవైఎల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రైల్వేగేటు వద్ద చంద్రశేఖర్ ఆజాద్ 93 వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీవైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, జిల్లా అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, వెంకటేష్, శ్రీకాంత్ రెడ్డి, బీరయ్య, స్వామి, శ్రీహరి, ఉదయ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పగుడాల శివ, పోతగల్ల నర్సింహ, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ చిత్రపటానికి పాలాభిషేకం



బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామం నుంచి భువనగిరి మండలం వడపర్తి వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.18కోట్ల నిధులు మంజూరు చేయించినందుకుగాను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటానికి మర్యాల గ్రామంలో నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ మోకు మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చీర సత్యనారయణ, దేశెట్టి చంద్రశేఖర్, గ్రామశాఖ అధ్యక్షులు ఈదులకంటి రాజిరెడ్డి, నాగిరెడ్డి బాల్‌రెడ్డి, తోట వెంకటేష్, కర్ణాకర్‌రెడ్డి, షేక్‌పాష, చక్రి, చందు, గోపికృష్ణ, ఉపేందర్, శ్రవణ్, అలీమ్, పోచయ్య, జమీల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

భువనగిరి రూరల్ : మండలంలోని రాయగిరిలో వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శతఘటాభిషేకం పూజలతో ఉత్సవాలను ముగించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆగమ శాస్త్రానుసారం శతఘటాభిషేకం నిర్వహించి గ్రామంలోకి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, మాజీ వైస్‌చైర్మన్ చింతల కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ పాల్య హనుమంతునాయక్, దేవస్థాన సూపరింటెండెంట్ రామారావునాయక్, ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ గంగు శ్రవణ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ బి.లక్ష్మీనర్సింహ, వడాయిగూడెం మాజీ సర్పంచ్ రాసాల అమత నర్సింహయాదవ్, బల్ల భద్రప్ప, దాసరి శ్రీనివాస్, కాయితి వెంకట్‌రెడ్డి, బాల్‌నర్సింహ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : మండలంలోని జనంపల్లి గ్రామానికి చెందిన యాదవ సంఘం సభ్యులు మంగళవారం నకిరేకల్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు సంగిశెట్టి సుదర్శన్, బండ దామోదర్‌రెడ్డి, పల్లపు రాములు, వంగాల గోపాల్, పబ్బు వెంకటేష్, రేఖ సైదులు, వంగాల ఉపేందర్, రవి, ఆగు సత్యనారాయణ, నగేష్, మల్లేశం, చిన్ననర్సింహ పాల్గొన్నారు.

విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

భూదాన్‌పోచంపల్లి: విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి కార్పొరేట్ స్కూళ్లు, కళాశాలల్లో పేదలకు ఉచిత విద్యను అందించాలని బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ అన్నారు. మంగళవారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులను నియంత్రించాలన్నారు. అంబేద్కర్, పూలే ఆశయసాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చింతకింది రమేశ్, బైరు రామాంజనేయులు, డబ్బికార్ హరికిషన్, చేరాల లింగయ్య, మొగిలిపాక యాదగిరి, పెద్దల సుధాకర్, మూటపురం రవి, పొనమోని శ్రీకాంత్, చింతల ప్రకాశ్, బాలరాజు, భూషణం పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా వెంకటేష్

వలిగొండ : మండలంలోని ఆరూర్ గ్రామానికి చెందిన ఎలిమినేటి వెంకటేష్ రజక రిజర్వేషన్ సమితి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపి మంగళవారం ఆయనకు నియామక పత్రం అందజేశారు.

తీర్మానాలు ఆమోదించాలని ఆందోళన

భువనగిరిటౌన్ : భారతీయ మజ్దూర్ సంఘ్ 4వ రాష్ట్ర మహాసభల్లో ఆమోదించిన తీర్మానాలు అమలు చేయాలని కోరుతూ మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట బీఎంఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. అనంతరం తీర్మాన కాపీని కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, స్వామి, శ్రీధర్‌రెడ్డి, పద్మ ఉన్నారు.

ఇంటి పన్నులు చెల్లించాలి

భూదాన్‌పోచంపల్లి : ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. స్థానిక మున్సిపాలిటీలో ఇంటి, నీటి పన్నులతో పాటు ట్రేడ్ లైసెన్స్ ఫీజులు చెల్లించాలని కోరారు.

శివస్వాములకు అన్నదానం

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో శివమాలధారణ స్వాములకు మండల కేంద్రానికి చెందిన నేతాజీ యువజన మండలి ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి మురళీకృష్ణ-అక్షర దంపతులు మంగళవారం అన్నదానం నిర్వహించారు.

ఘనంగా కళాశాల వార్షికోత్సవం

చౌటుప్పల్ : పట్టణంలోని శ్రీగాయత్రి డిగ్రీ కళాశాల వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మయూర్‌రెడ్డి, కరస్పాండెంట్ సుభాష్‌రెడ్డి, డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు ఆంజనేయులు, ఆదినారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని వివిధ దుకాణాల యజమానులు వినియోగదారులు కొనుగోలు చేసిన వస్తువులకు ఎలాంటి బిల్లులు ఇవ్వడం లేదని మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్‌కు డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఫిర్యాదు చేశారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్స్ వినియోగిస్తున్నారని, దుకాణాల యజమానులపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిఫెన్స్ వినియోగదారుల సంఘం అధ్యక్షుడు గుమిడెల్లి పరశురాములు, కార్యదర్శి అన్నందాసు మత్స్యగిరి, సలహాదారులు ఊర సారయ్య, కమిటీ సభ్యులు నరేష్, కృష్ణ, కుర్మిశ్ర నరేష్ ఉన్నారు.

ఆలయంలో హోమం

రామన్నపేట : మండల కేంద్రంలోని శ్రీ పార్వతీ సమేత సదాశివస్వామి దేవాలయ తొమ్మిదో వార్షికోత్సవ వేడుకలను మంగళవారం కనుల పండువగా నిర్వహించారు. గోపూజ, గణపతి, నవగ్రహ, పుణ్యాహవాచనం పూజలు నిర్వహించారు. అనంతరం హోమం చేశారు. సాయంత్రం స్వామి వారి దివ్యకల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేడుకల్లో దేవగిరి సంతోషాచార్యులు, మామిళ్లపల్లి నటరాజ్, శశిధర్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

భువనగిరిలో 2కే వాకథాన్

భువనగిరి : ఫైనాన్షియల్ లిటరసీ వీక్ -2024లో భాగంగా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఎంపీడీఓ కార్యాలయం వరకు 2కే వాకథాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈనెల 26నుంచి మార్చి 1వరకు ఆర్‌బీఐ ఆర్థిక అక్షరాస్యత వారాన్ని నిర్వస్తోందని తెలిపారు.

వక్ఫ్‌బోర్డు భూములను కాపాడాలి

చౌటుప్పల్ : వక్ఫ్‌బోర్డు భూములను కాపాడాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వక్ఫ్ భూముల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవాజ్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ.జహంగీర్ మాట్లాడుతూ.. చౌటుప్పల్‌లోని 356 సర్వేనంబర్‌లో కబ్రస్తాన్ భూమిని కొంతమంది కబ్జా చేసి కడీలు నాటారని, ఈ విషయంపై ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. లక్కారంలోని 114సర్వేనంబర్‌లో నిర్మాణాలకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలన్నారు. అనంతరం ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంఏ.ఇక్బాల్, లతీఫ్, పాష, గౌస్, నర్సింహ, గోరేమియా, రహీం, రఫీ, దాసు, ధర్మయ్య, ఖయ్యూం, ఖాసీం, మున్నా, ఇబ్రహీం ఉన్నారు.

ఆహ్వానపత్రం అందజేత

భువనగిరి రూరల్ : మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలో గల సుదర్శన లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం మార్చి 1న నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ అతికం లక్ష్మీనారాయణగౌడ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా కల్యాణ మహోత్సవానికి సంబంధించిన ఆహ్వానపత్రాలు శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి అందజేసినట్లు తెలిపారు.

హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని వినతి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని బిక్కేరు వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ కలెక్టరేట్‌లోని అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌కు బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ మంగళవారం వినతిపత్రం అందజేశారు.

కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌కు కృషి



సభలో మాట్లాడుతున్న ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి

- ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి

యాదగిరిగుట్ట : తెలంగాణలో వైద్య, ఆరోగ్య శాఖలోని వివిధ కేడర్లలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో మాట్లాడి కృషి చేస్తానని ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన ఐఎన్‌టీయూసీ 3194 సంఘం రాష్ట్ర 55వ మహాసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉద్యోగులందరూ ఐక్యంగా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశ్వర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యాంసుందర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ఉద్యోగుల సమస్యలపై ప్రశ్నించే హక్కు లేకుండా అణిచివేశారన్నారు. ఉద్యోగులు ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించినప్పుడే అది ప్రజా ప్రభుత్వం అవుతుందన్నారు. 317 జీఓను 142 జీఓలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మహాసభలో ఉద్యోగ సంఘాల నాయకులు పాపయ్యగౌడ్, సరస్వతీ, సత్యనారాయణగౌడ్, గోవిందరెడ్డి, వేణుగోపాల్‌గౌడ్, భోగ ప్రకాష్, శ్రీనివాస్, రామేశ్వరి, మహాలక్ష్మి, నిర్మల, రామారావు, భూషణ్ గాంధీ, జమాలుద్దీన్, మల్లికార్జున్, మధుమోహన్, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్, సుదర్శన్‌గౌడ్ పాల్గొన్నారు.

డ్రగ్గిస్ట్, కెమిస్ట్‌ల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న చిరందాస్ ధనుంజయ్య

భూదాన్‌పోచంపల్లి : ప్రభుత్వం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్‌ల సమస్యలను పరిష్కరించాలని అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చిరందాస్ ధనుంజయ్య అన్నారు. మంగళవారం పట్టణంలో ఆ అసోసియేషన్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 6సంవత్సరాలకు ప్రొఫెషనల్ ట్యాక్స్ నోటీసులు అందుకొన్న కెమిస్ట్‌లు ప్రస్తుతం 2 సంవత్సరాల ట్యాక్స్ చెల్లించి, మిగతావి విడతల వారీగా చెల్లించాలని సూచించారు. కెమిస్ట్, డ్రగ్గిస్ట్‌లు ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డం వెంకటేశం, జిల్లా డైరెక్టర్ వారాల యాదిరెడ్డి, మండల అధ్యక్షుడు అమృతం అశోక్, వేముల వెంకటేశం, సీత భాస్కర్, సుధాకర్, రుద్ర ప్రభు, చెరుకు ఆనంద్, బండి రవి, సాంబిరెడ్డి, చిలువేరు అంజయ్య, శివ, లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రీసత్యసాయి సామూహిక వ్రతాలు



వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు

రాజాపేట : మండలంలోని నెమిల గ్రామంలో శ్రీసత్యసాయి బాబా దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం సామూహిక వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం జ్యోతి ప్రజ్వలన, నగరసంకీర్తన, స్వామివారి పల్లకీ సేవ, సామూహిక సత్యసాయి వ్రతాలు, భక్తులకు అనదానం (నారాయణ సేవ) వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మగ్గం వర్కు నేర్చుకున్న మహిళలకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో శ్రీసత్యసాయి సేవా సమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్ ఏడుదొడ్ల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు చింత లక్ష్మయ్య, సేవాదల్ కన్వీనర్ విజయ్, ప్రేమ్‌సాయి, సమితి కన్వీనర్లు రామచంద్రం, కృష్ణమూర్తి, సత్యనారాయణ, వెంకటేశం, భక్తులు రాజు, శ్రీను, సిద్దులు, చంద్రయ్య, మల్లారెడ్డి, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అంచనా బడ్జెట్ రూ.49.66 కోట్లు

- వచ్చే నెల మొదటి వారంలో బడ్జెట్ సమావేశం

భువనగిరిటౌన్: 2024 -25 ఆర్థిక సంవత్సరానికి గాను భువనగిరి మున్సిపల్ బడ్జెట్ రూ.49.66 కోట్ల అంచనాతో అధికారులు రూపొందించారు. ఆమోదం కోసం వచ్చే నెల మొదటి వారంలో నిర్వహించే సమావేశంలో ప్రవేశపెట్టనున్నారు. ఇప్పటికే బడ్జెట్ రూపొందించినా.. చైర్మన్, వైస్ చైర్మన్ నూతన ఎన్నిక నేపథ్యంలో కౌన్సిలర్లు బడ్జెట్ కాపీలను అందజేయలేదు. రూ.29.66 కోట్లు ఆదాయం సమకూరుతుందని అంచనా వేయగా అందులో ప్రభుత్వ గ్రాంట్ల రూపంలో రూ.25.35 కోట్లు వస్తుందని నమోదు చేశారు. మున్సిపాలిటీ రెవెన్యూ రూ.19.01 కోట్లు వస్తుందని పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరం మిగులు బడ్జెట్ రూ.2.77 కోట్లు ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రారంభం నిల్వగా, అడ్వాన్స్‌లు రూ.2.52 కోట్లుగా బడ్జెట్‌లో నమోదు చేశారు. 2023- 24 ఆర్థిక సంవత్సరంలో రూ.50.72 కోట్లతో బడ్జెట్ అంచనా రూపొందించగా ఈసారి రూ 49.66 కోట్లుగా అంచనా వేశారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈసారి రూ.77 లక్షలు తక్కువతో బడ్జెట్ రూపొందించారు

మిగులు బడ్జెట్ 16.77లక్షలు..

రూ.49.66 కోట్ల బడ్జెట్‌లో వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ 16.77 లక్షలు మిగులుగా చూపించారు. ఇందులో మున్సిపాలిటీ రెవెన్యూ రూ. 21.62కోట్లు ఖర్చుగా, ప్రభుత్వ గ్రాంట్ల 2535 పూర్తి ఖర్చు చేస్తూ, రూ.2.52 కోట్లుగా వచ్చిన డిపాజిట్లు, అడ్వాన్స్‌లు తిరిగి చెల్లించే విధంగా ఖర్చులో నమోదు చేశారు.

ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి

భువనగిరిరూరల్ : గ్రామాల్లో ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి అన్నారు. మంగళవారం మండలంలోని వడపర్తి, హన్మాపురం, అనంతారం గ్రామాల్లో ఆమె పర్యటించారు. అండర్ డ్రెయినేజీల్లో నిల్వ ఉన్న చెత్తచెదారాన్ని పరిశీలించి దోమలు వ్యాప్తి చెందకుండా చూడాలని, ఎప్పటికప్పుడు రోడ్లను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ వేయాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి గర్భిణులకు పౌష్టికాహారం అందించాలని, పీహెచ్‌సీ సెంటర్లలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్లు, కార్యదర్శులు, ఆశవర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎండుతున్న వరిపంటలను కాపాడాలని ధర్నా

గుండాల : మండలానికి నవాబ్‌పేట రిజర్వాయర్ తో సాగునీరు అందించి ఎండుతున్న వరిపంటలను కాపాడాలని మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య మాట్లాడారు. అసంపూర్తిగా ఉన్న కాల్వ పనులను పూర్తి చేయాలన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేయాలన్నారు. ధర్నాలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కె.హరిశ్చంద్ర, నాయకులు అక్తర్‌పాషా, కొమురయ్య, వేణు, వెంకటయ్య, జోసెఫ్, స్వామి, సత్యనారాయణ, భిక్షం, సంజీవ పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



అడ్డగూడూరు : ఉపాధ్యాయులతో విద్యార్థులు



చౌటుప్పల్ : జైకేసారంలో..

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాల్లో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధుల వేషధారణలో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రహిమున్నీసా, ఉపాధ్యాయులు శివాజీ, రవికుమార్, లింగయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని సాయిచైతన్య హైస్కూల్‌లో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ బి.కవిత, డైరెక్టర్ బి.రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండలంలోని జైకేసారం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎస్.భూపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు సునంద, అవనిజ, వలంటీర్లు అనిత, శైలజ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు